ప్రజాశక్తి
సోమవారం 20 మే 2024



మనుబోలులో కార్డన్ సెర్చ్

ప్రజాశక్తి -వెంకటాచలం : ఎస్‌పి ఆరిఫ్ హాఫీజ్ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఎస్ఐ అజయ్ కుమార్, పోలీసు సిబ్బందితో కలసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కాలనీల్లో ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలపై ఆరా తీశారు. వాహనాల నెంబర్ ప్లేట్లు, వాహనాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త వస్తువులు కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీ సులకు సమాచారం ఇవ్వాలన్నారు. కొత్త వారికి ఇల్లు బాడుగలకు ఇవ్వ వద్దన్నారు. చట్టవిరుద్ధ కార్యకలపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయ వెంట కానిస్టేబుళ్ల గోపీకృష్ణ, శ్రీనివాసులు కమలాకర్ మాధవ్, హెూం గార్డ్ బాలాజీ ఉన్నారు.

సందిట్లో.. సడేమియా..!

ఎన్నికల సీజన్‌లో ఎవరి పనిలో వారు ఉండగా, ధరల నియంత్రణ లేకుండా పోయింది.. ఒక వైపు మండె ఎండలతో జనం అల్లాడారు. మరో వైపు పెరిగిన ధరలు మాడుపగలకొట్టాయి.. ప్రజల జీవన విధానంలో అనూహ్య మార్పు కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా నిత్యావసర ధరలు నింగినంటుతున్నాయి. టమోటాలు, ఎరగడ్డలు అలా ఇలా ఉన్నా పప్పులు, పెట్రోల్, నూనెలు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. విద్యుత్ ఛార్జీలు భారీగా పెరిగాయి. ఎండలు తీవ్రంగా ఉండడంతో ఫ్యాన్లు, ఎసిలు భారీగా ఉపయోగించారు. గతంలో కంటే వందశాతం విద్యుత్ చార్జీలు పెరిగాయి. మాంసం, కోడిగుడ్లు, చేపలు ఇతర ధరలు పెరిగిపోయాయి. ఎన్నికల సీజన్‌లో జనం అటు వైపు ఉండగా.. ధరల మోతతో జనం అల్లాడుతున్నారు.

- ◆అధిక ధలతో జనం అవస్థలు
- ◆కూరగాయాలు...నిత్యావసరాల ధరలు గగనం
- ◆విద్యుత్ ఛార్జీలు మోత

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

దేశం, రాష్ట్రంలో ఎన్నికల హడావుడి సాగుతోంది. జిల్లాలో నాలుగో విడత కావడంతో సుమారు రెండు నెలలు హడావుడి సాగింది. ప్రజల జీవన పరిస్థితులు ఎవరూ పట్టించుకోలేదు. సందేట్లో సడేమియా అన్నట్లు ధరలు పెరిగాయి. మరోవైపు పనులు అంతంత మాత్రంగానే కనిపించాయి. కర్షకులు, భవన నిర్మాణ కార్మికుల జీనవం ముందుకు సాగడం లేదు. కంపెనీల్లో పనిచేస్తున్న వారికి రూ 15 వేలలోపే జీతాలు అందుతున్నాయి. ఇతర పనుల్లో ఉండేవారికి రోజు కూలీలకు అరకొర నగదు వస్తోంది. కొద్ది రోజులుగా నిత్యావసరాల ధరలు ఆకాశనంటుతున్నాయి. మిరప కాయలు, కందిపప్పు, చింతపండు, ఇతర ఏ వస్తువులు కొనుగోలు చేసే పరిస్థితుల్లో కనిపిచండం లేదు. చింతపండు కేజీ రూ 250 వరకు పలుకుతోంది. ఎండుమిరప రూ 260, వేరుశనగపప్పు రూ 135 , జీలకర్ర రూ 680, చక్కెర రూ 42, తెల్లగడ్డలు రూ 130, మినపప్పు రూ 130, కందిపప్పు రూ 150, పచ్చనగపప్పు రూ 150, ఎర్రగడ్డలు రూ 35 పలుకుతోంది, పామాయిల్ రూ 95, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ 120 పలుకుతొంది. ఎన్నికలు జరుగుతున్న వేళ అటు, ఇటు ధరలు పెరిగాయి. కూరగాయలు ధరలు ఆకాశన్నంటుతున్నాయి. టమోట కేజీ రూ 35 పలుకుతొంది. గతం కంటే తక్కువైప్పటికీ ఇతర వస్తువులు పెరిగాయి. దీంతోపాటు మాంసం ధరలు రూ. 280. కోడి గుడ్డు ధర రూ 7 వరకు అమ్ముతున్నారు. పెరిగిన ధరలతో జనం గగ్గోలు పెడుతున్నారు. అటు నిత్యవసర ధరలు, ఇటు కూరగాయల ధరలు పెరిగిపోవడంతో జనం ఇబ్బందులు పడు తున్నారు. ఇది చాలదన్నట్లు విద్యుత్ ఛార్జీలు భారీగా పెరిగాయి. గత నెలలో పోల్చుకుంటే పలురకాల ఛార్జీల పేరుతో నిరుపేదలను కూడా వదలకుండా చేస్తున్నారు. మార్చి, ఏప్రిల్ మాసంలో ఎండలు తీవ్రంగా విద్యుత్ వాడకం పెరిగింది. ఫ్యాన్లు, ఎసిలు లేనిదే నిద్రపోయే పరిస్థితి కనిపించడం లేదు. గత నెలలో సాదరణ ఇంట్లో ఎసి ఉంటే రూ 3500 బిల్లు వస్తే, ఈ మాసంలో రూ 5500 ధరలు పలికాయి.

ఆహారం ప్రియం...!

నిత్యావసర ధరలు, కూరగాయాల ధరలు పెరిగిపోవడంతో ఆహారం ధరలు పెరిగాయి. కర్రీస్ పాయింట్లలో పప్పు, సాంబర్, రసం, చట్ని గతంలో రూ 30 ఉండగా ఒక్కసారిగా రూ 10 పెంచి, రూ 40 చేశారు. ఇవే కాకుండా అన్ని కూరలు పైనా అదనంగా పెరిగాయి. నిత్యవసర, కూరగా యాలు ధరలు పెరగడంతోనే తాము పెంచామని చెబుతున్నారు. హోటళ్లలో ఇదే పరిస్థితి నెలకొంది. చికెన్ ధరలు పెరగడంతో బిరియాని, చికెన్ ఐటమ్ కూడా పెరిగి పోయాయి. పెరిగిన ధరలతో నిరుపేదల జీవన విధానంలో పెను మార్పులు కనిపిస్తున్నాయి. వివిధ శుభకార్యాలయాలకు మెను భారీగా పెరిగాయి. ఎటు చూసినా ప్రభుత్వాని ధరలపై నియంత్రణ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల వాతావరణం నుంచి జనం ఇంకా బయటకు రావడం లేదు. ధరలు, జీవన విధానం మరిచిపోయి కేవలం ఎన్నికల గురించి మాత్రమే మాట్లాడుతున్నారు.

లారీని ఢీకొన్న ఆర్‌టిసి బస్సు

ఇద్దరు మృతి - పది మందికి గాయాలు

ప్రజాశక్తి -బుచ్చిరెడ్డిపాలెం

ఆర్‌టిసి బస్సు లారీని ఢీకొన్న సంఘ టనలో ఇద్దరు మృతిచెందారు. మరో పది మందికి గాయాలైన సంఘటన శనివారం అర్ధరాత్రి నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డి పాలెం మండలం, దామరమడుగు పెట్రోల్ బంక్ వద్ద జరిగింది. పోలీసుల వివరాల మేరకు ప్రకాశం జిల్లా, కనిగిరి డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు కనిగిరి నుంచి నెల్లూరు వైపు వెళ్తోంది. బుచ్చిరెడ్డిపాలెం మండలం, దామర మడుగు పెట్రోల్ బంకు వద్దకు రాగానే ముందు వెళు న్న లారీని ఓవర్ టేక్ చేయబోగా లారీని బస్సు బలంగా ఢీకొంది. ఈ సంఘటనలో ప్రకాశం జిల్లాకు చెందిన మరియమ్మ (46) డేవిడ్ (50) అనే ఇద్దరు ప్రయాణికులు మృతి చెందారు. బస్సులో ప్రయా ణిస్తున్న మరో పది మందికి గాయాల య్యాయి. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. విషయం తెలుసు కున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లారు. క్షతగాత్రులను నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. ప్రమాద సమయంలో బస్సులో 47 మంది ప్రయాణికులు ఉన్నారు. మతి చెందిన వారిలో ప్రకాశం జిల్లా వెలి గండ్ల మండలం, గన్నవరం గ్రామా నికి చెందిన మరి యమ్మ (46), కంకణం పాడుకు చెందిన వేమవరపు డేవిడ్ (50)గా గుర్తించారు. ఈ దుర్ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీని ఢీకొన్న బస్సు దృశ్యం

'మాలకొండ'లో భక్తుల సందడి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : అయ్యావారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండలో ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది శనివారం భక్తుల నుంచి వివిధ రూపాల ద్వారా రూ. రూ. 12,75,827 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేవి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్ నసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి పూజలు నిర్వహించారు

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు కనిగిరి రోడ్డులో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి" గుడి వెనక భాగంలో నూతనంగా నిర్మిస్తున్న అన్న ప్రసాద వితరణ భవానానికి కందుకూరు వాస్తవ్యులు దామా వెంకటే శ్వర్లు భార్య రమాదేవి అన్నప్రసాద వితరణ భవన నిర్మాణం కోసం రూ50,000 విరాళం అందజేశారు. అయ్యప్ప సేవా సంఘం కమిటీ సభ్యులు. కెఎస్ వెంకటేశ్వర్లు(గురుస్వామి) ఇస్కాల. వెంకట నరసింహ నల్లబోతుల మురళి, మాదాల వెంకటేశ్వర్లు, కాటా చెంచురామయ్య, డి శ్రీని వాసులు, ఉన్నం.వీరాస్వామి పాల్గొన్నారు.

రైల్వేగేట్ వద్ద అవస్థలుపడుతున్న వాహనచోదకులు

ప్రకటనలకే పరిమితమైన

రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణం

అవస్థలుపడుతున్న వాహనచోదకులు

ప్రజాశక్తి - వెంకటాచలం

పాలకులు మారుతున్నారు.. అధికారులు వస్తూపోతున్నారు. ఏళ్లు గడుస్తున్నాయి.. కానీ వెంకటాచలం రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణం మాత్రం జరగడం లేదు ఎన్నికల సమయంలో మాత్రం ఈ అంశాన్ని ప్రచారం చేసుకుంటున్నారు. ఎన్నిక తర్వాత. ప్రజలకు ఇచ్చిన హామీలు మాత్రం నాయకులు గుర్తుంచుకోవడం లేదు. వెంకటాచలం మండల ప్రజలు తమ గ్రామాలకు వెళ్లాలంటే వెంకటాచలం వద్ద రైల్వే లైన్ దాటాల్సి ఉంది. అయితే చెన్నై,విజయవాడ రైలు రాకపోకలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఇక్కడ ఉన్న రైల్వే గేటును ఎక్కువ నిమిషాల పాటు మూసివేస్తుంటారు. ఈ మార్గం గుండా కష్టపట్నం వెళ్లే వాహనాలతో పాటు వెంకటాచలం,ముత్తుకూరు మండల ప్రజల వాహనాలు ప్రయాణికులు నిత్యం అధిక సంఖ్యలో ప్రయాణిస్తూ ఉంటారు. అయితే ఈ గేటు ఎక్కువసార్లు ముయ్యడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురవుతుంటారు. విలువైన సమయం వ్యర్థమవుతూ ఉంటుంది. గేటు మూసివేస్తే సుమారు పది,లేదా పదిహేను నిమిషాలు పాటు మూసి వేస్తారు. తరచూ ఈ గేటు మరమ్మత్తులకు గురవుతుంటుంది. నెల్లూరుకు వెళ్లాల్సిన వాళ్లు తిక్కవరపాడు, గొలగమూడి మీదగా ప్రయాణం చేస్తుంటారు. అయితే గేటు మూత వల్ల ఆర్టీసీ బస్సులను కూడా గణనీయంగా తగ్గిస్తుంటారు. దీంతో ప్రయా ణికులు చాలా అగచాట్లు పడుతుంటారు..

20 నుంచి సదస్సులు

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న రైతు భరోసా కేంద్రాలలో ఈ నెల20 నుంచి 28 వరకు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి , సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు వాడకం మీద - భూసార పరిరక్షణకు రైతులకు అవగాహన సదస్సు ఉంటాయని వ్యవసాయాధికారి వి రాము తెలిపారు. ఆ వివరాలను ఆయన వెల్లడించారు.

ఫీజు చెల్లింపునకు నేడు తుది అవకాశం

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

ఈ నెల 24వ తేదీ నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు ఇప్పటి వరకు ఫీజు చెల్లించ లేకపోయిన విద్యార్థుల సౌకర్యం కోసం, సోమవారం ఒక్క రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆన్ లైన్ లో తత్కాల్ పథకం క్రింద 3000 రూపాయల అపరాధ రుసుముతో కలిపి ఫీజు చెల్లించడానికి ఇంటర్ బోర్డు అవకాశం కల్పించిందని నెల్లూరు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు తెలిపారు. నెల్లూరు జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల ప్రినిపాళ్లు ఈ సమాచారాన్ని విద్యార్థులకు, తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. నేడు ఫీజు చెల్లించి పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సుందరయ్యకు ఘన నివాళి

పలుచోట్ల 39వ వర్ధంతి సభలు -చలివేంద్రాలు ఏర్పాటు

సిపిఎం జిల్లా కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం రూరల్ కార్యాలయంలో..

ప్రజాశక్తి-నెల్లూరు

దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య కమ్యూనిస్టు ఉద్యమానికి చేసిన కృషి ఎనలేనిదని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత సుందరయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడారు. దేశ వ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేయడంలో కీలక భూమికను పోషించిన సుందరయ్య జిల్లాలోని అలగాను పాడులో వ్యవసాయ కుటుంబంలో జన్మించారన్నారు. కష్ట జీవుల, కార్మికుల హక్కుల సాధన కోసం విద్యార్థి యువజనులందరికీ సమీకరించి దేశంలో సోషలిజం తీసుకు రావాలన్న సంకల్పంతో పోరాట బాటపట్టారన్నారు. తెలంగాణా సాయుధ పోరాటానికి నాయకత్వం వహించార న్నారు. భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణా విముక్తి కోసం చేపట్టిన ఎన్నో పోరాటాలకు ఆయన నాయకత్వం వహించారన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, ఎం.మోహన్‌రావు, టి.దయాకర్, మాదాల వెంకటేశ్వర్లు,అల్లాడి గోపాల్, బాబన్న, టి.వి.వి.ప్రసాద్, ఎం.వి రమణ ఉన్నారు.

మల్లయ్య గుంటలో.. స్థానిక 5వ డివిజన్ సత్యనారాయణపురంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి నిర్వహించారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి డివైఎఫ్ఐ నగర్ కార్యదర్శి నరసింహ పూలమాల వేసి నివాళు లర్పించారు. మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్ బి 5వ డివిజన్ శాఖ కార్యదర్శి చిరంజీవి శాఖ సభ్యులు రాంబాబు హరి డివైఎఫ్ఐ స్థానిక నాయకులు లోకనాథం ఇతర సభ్యులు పాల్గొన్నారు. 54 వ డివిజన్ జనార్ధంరెడ్డికాలనీ మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎన్‌టిఆర్ నగర్ ప్రాంతంలోని సిపిఎం కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

రూరల్ సిపిఎం కార్యాలయంలో .. రూరల్ సిపిఎం కార్యాలయం మన్సూర్ భవన్‌లో పుచ్చలపల్లి సుందరయ్య పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) అఖిలభారత మొట్ట మొదటి కార్యదర్శిగా రాష్ట్రం నుంచి ఎంఎల్‌ఏగా, ఎంపిగా ఎన్నికైన పుచ్చలపల్లి సుందరయ్య మహోన్నతుడు అని కొనియాడారు. సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కొండ ప్రసాద్, కిన్నెర కుమార్, రూరల్ కమిటీ సభ్యులు డి .సంపత్ కుమార్, ఎస్‌కె ఖలీల్, నందిపాటి మాలకొండయ్య, ఎస్ కే శంషాద్, శాఖ కార్యదర్శి ఎస్‌కె అహ్మద్, ఎస్‌కె గౌస్ పీర్, షబ్బీర్ ఉన్నారు.

25వ డివిజన్ బుజబుజ నెల్లూరులో: మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. 26వ డివిజన్ పరిధిలోని అయ్యప్ప గుడి, డ్రైవర్స్ కాలనీ సెంటర్లలో నివాళులర్పించారు. 29వ డివిజన్ మహాత్మా గాంధీ నగర్ పార్టీ ఆఫీసులో, వి ఎం ఆర్ నగర్ పార్టీ ఆఫీస్ లో 30 వ డివిజన్ రామాలయం సెంటర్లో సుందరయ్య చిత్రపటాలకు నివాళి అర్పించారు. అనంతరం మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 30 వ డివిజన్ శ్రామిక నగర్ ఆఫీస్‌లో, వైఎస్‌ఆర్‌నగర్, మల్లాయగుంటలలో 31 వ డివిజన్ రామకోటయ్య నగర్ సెంటర్లో 32 వ డివిజన్ డైకాస్ రోడ్డు సెంటర్లో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి సుందరయ్యకు నివాళులర్పించారు. 36వ డివిజన్ బొల్లినేని ఆటో ట్రాలీ సెంటర్‌లో సుందరయ్య చిత్రపటానికి కార్మికులు పూలమాలవేసి నివాళులర్పించారు. 37వ డివిజన్ అగర్వాల సెంటర్, 38వ డివిజన్ టక్కే మెట్టలోని అమరవీరుల భవనం వద్ద సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. 41 వ డివిజన్ మూల పేట సిఎ ఎం స్కూల్ సెంటర్లో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి నివాళులర్పించారు. నగరంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్యాలయం వద్ద సుందరయ్య చిత్రపటానికి కార్మికులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. 21వ డివిజన్ ఉమ్మారెడ్డి గుంటసెంటర్లో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. 24వ డివిజన్ సుందరయ్య కాలనీ, . 18, 19 డివిజన్ సర్వేపల్లి కాలువ కట్ట ప్రాంతంలోని సిపిఎం కార్యాలయంలో సుందరయ్య చిత్రపటాలకు నివాళి అర్పించారు. 17వ డివిజన్ పరిధిలోని విఆర్‌సి సెంటర్‌లో , గుండ్లపాళెం సెంటర్‌లో సిపిఎం శాఖ ,ఆటో కార్మికులు ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. 1,2వ డివిజన్ నవ లాకుల తోట సిపిఎం కార్యాల యంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. సిపిఎం రూరల్ కార్యవర్గ సభ్యులు కిన్నెర కుమార్, కొండ ప్రసాద్, ఎండి అబ్దుల్ అజీజ్, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు కట్టా సతీష్ , ఈఎస్ బాబు, డి సంపత్ కుమార్, కఎస్కే ఖలీల్, నందిపాటి మాలకొండయ్య, ఎస్ కే శంషాద్, బి నాగేశ్వరావు, కండే కోటేశ్వరరావు ,వీర్ల శ్రీనివాసులు ,ఎస్ కే షాహినా బేగం ,ఎస్ కే రూబియా, జమ్మల తిరుపాల్, శాఖా కార్యదర్శులు, ఎస్కే ఇర్ఫాన్, కరిపం కష్ణమూర్తి, ఎస్.కె అహ్మద్, డి రాజా, సిహెచ్ హజరత్ అయ్యా, పి .శ్రీనివాస్ రెడ్డి, ఎస్కే ఖయ్యూం, ఎస్కే రహీం, ఎం ముత్యాల్, ఆవుల రాజేశ్వరమ్మ, ఆర్ వి రావు, వై ఈశ్వరయ్య,జె. ప్రకాష్, వెంకటేశ్వర్లు, కె. సుబ్ర మణ్యం, ఏ .లక్ష్మీపతి, టి .కుమార్, పాలచర్ల శ్రీనివాసులు, ఎండి . సర్తాజ్, నీలకంఠం, జి వెంకటేశ్వర్లు, పి ఈశ్వర్ రెడ్డి, పి శ్రీనివాసులు, ఏ .శ్రీనివాసులు, ఎన్ .రమణయ్య, డి నారాయణ ఉన్నారు.

21వ డివిజన్‌లో..

36వ డివిజన్‌లో..

కందుకూరులో..

బుజబుజ నెల్లూరులో..

వెంకటాచలంలో..

డ్రైవర్స్‌లో కాలనీలో..

గుడ్లూరులో..

వెంకటాచలం: సర్వేపల్లిలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పుచ్చపల్లి సుందర య్య 39వ వర్ధంతి నిర్వహించారు అనంతరం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వేపల్లి గ్రామంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. సిపిఎం మండల కార్యదర్శి ఓడూరు వెంకటకష్ణయ్య, షేక్ చాన్ బాషా, బిక్కి రవి, షేక్ నజీర్ పాల్గొన్నారు.

మనుబోలులో.. మనుబోలు మండల ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు అల్లూరు రమేష్ నేతృత్వంలో సుందరయ్య 39వ వర్ధంతిని వైఎస్‌ఆర్ కూడలి వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. యూనియన్ మండల అధ్యక్షులు శివయ్య నాయకులు బలరామయ్య, ఖాదరవల్లి, కె. శివ,సూర్తని శ్రావణ్ కుమార్, మహిళా నాయకురాలు అల్లూరు పద్మమ్మ పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు : సమాజంలో అంటరానితనం నిర్మూలనకు పుచ్చ లపల్లి సుందరయ్య విశేషంగా కషి చేశారని సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్, జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజాలు పేర్కొన్నారు. తోటపల్లిగూడూరు మండలం నరుకూరు సెంటర్ లో ఆదివారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా ప్రసాద్, రాజాలు హాజరై మాట్లాడారు. పేడూరులో సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. మండల సిపిఎం పార్టీ కార్యదర్శి వేగురు వెంకయ్య హాజరయ్యారు. తొలుత సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరశు రామయ్య, గోపి మస్తాన్, అన్నం పరశు రామ్, పచ్చా చిన్నా, ఆకుల రఘు, యాసిన్, రవి, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకట శేషయ్య, అన్నం పుట్టయ్య, రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు, కొట్టుముతా వర్కర్ ఆలపాక సంజీవయ్య ఉన్నారు.

తోటపల్లి గూడూరులో..

ఎన్‌టిఆర్ నగర్‌లో..

1,23 డివిజన్లలో..

గుడ్లూరు : మండలంలోని చేవూరులో సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు బస్టాండ్ సెంటర్లో సిపిఎం జండా రైతు సంఘం నాయకులు దామ కష్ణయ్య ,సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య ఆదివారం జండా ఎగరవేశారు. మండల సిపిఎం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు, సిపిఎం కార్యదర్శులు కే వెంకయ్య, జిస్టాలిన్ మండల సిఐటియు అంగన్వాడీ యూనియన్ నాయకురాలు ఎస్కే పద్మజ , ఐద్వా అధ్యక్షురాలు సుంకర విజయలక్ష్మి ,జి రాజేష్, కొమర గిరి అంజయ్య ,ఎస్ కే ఖాదర్బాషా ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. గుడ్లూరులో యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. చేవూరు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆ గ్రామ దళిత యువకులు ఎర్రజెండా ఎగరవేశారు. గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో సిపిఎం జెండా ఎగురవేశారు.చేవూరు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో చేవూరు గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి నిర్వహిం చారు. సిపిఎం మండల కన్వీనర్ జీ వెంకటేశ్వర్లు, సిపిఎం మండల నాయకులు నూతల పాటి వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ పార్టీ కార్యదర్శి ఇరువురి బ్రహ్మయ్య, గ్రామ సర్పంచి వెంకటేశ్వర్లు, కావలి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయ కులు దుగ్గిరాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో సిపిఎం జెండాను సీనియర్ నాయకులు దా మా కష్ణయ్య ఎగురవేశారు సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కొట్టే వెంకయ్య ఎస్.కె పద్మజా ఐద్వా మండల కార్యదర్శి సుంకర విజయలక్ష్మి డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు జి స్టాలిన్ సిపిఎం నాయకులు ఎం వెంకటేశ్వర్లు వర్ధినేని సిద్దయ్య బీరకాయల వెంకటేశ్వరరావు సన్యాసి బాలకోటయ్య ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రాజేష్ జేమ్స్ కెవిపిఎస్ నాయకులు సవలం చెన్నయ్య సిపిఎం నాయకులు ఎస్‌కె ఖాదర్‌బాషా, కొమరగిరి వెంకటేశ్వర్లు ఉన్నారు.

పలుచోట్ల రక్తదానం

నెల్లూరు : పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగించడమే మన ముందున్న కర్తవ్యమని సిపిఎం రూరల్ మండల కమిటీ కార్యదర్శి ఆలూరు తిరుపాలు పేర్కొన్నారు. ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా రూరల్ మండలంలోని పలు గ్రామాలలో సుందరయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మజ్జిగ చలివేంద్రాలు రక్తదాన శిబిరాలు నిర్వహించారు.సిపిఎం రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు సుందరయ్య సేవలను కొనియాడారు. పొట్టే పాలెం గ్రామంలో ముత్యాల నాగయ్య ఎడవల్లి రమణయ్య పి మనోహర్ డి జితేంద్ర వి వెంకట రమణయ్య పార ప్రగతి తదితరులు పాల్గొన్నారు. ములుమూడిలో అట్లా అనిల్ ఎస్కే అబ్దుల్లా ఎస్కే అమీర్ భాష పులి మురళి టి వెంకటేశ్వర్లు పులి రామ్ గోపాల్ పాల్గొన్నారు. సౌత్ మోపూర్‌లో బాలు ఆదిశేషయ్య జానా లక్ష్మీ ప్రసాద్ అచ్చి అనంతయ్య మనవరం మధు పేరత్తూరు నాగరాజు పి దయాకర్ పాల్గొన్నారు .కంద ´మూరు, పర్చూరు ప్రభాకర్ బెజ్జం బాబిరెడ్డి, పోలేపల్లి పెంచలయ్య మస్తానయ్య పాల్గొన్నారు. పాత వెల్లంటిలో పూడిపర్తి జనార్దన్ పల్లవరపు చెంచయ్య పల్లవరపు సుబ్రహ్మణ్యం పి మస్తాన్ పీ మస్తానయ్య, వన్నం రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. మట్టెంపాడు గ్రామంలో గుడి రవీంద్ర గుంటి నాగరాజు యన్ వి రమణయ్య కె హరి సిహెచ్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు. దొంతాలిలో శ్రీపతి వెంకయ్య శ్రీపతి వెంకట శేషయ్య శ్రీపతి నరసయ్య శ్రీపతి వెంకటేశ్వర్లు శ్రీపతి అబ్బయ్య శ్రీపతి వెంకటయ్య ఉన్నారు.

నెల్లూరులో..

గుడ్లూరు : గుడ్లూరులోని ఎర్రన విద్యుత్ కార్యాలయం ఆవరణంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా సిఐటియు విద్యుత్తు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఆదివారం నిర్వహించారు. విద్యుత్ ఎఇ శ్రీనివాసులు రిబ్బను కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. గుడ్లూరు మండలం సిపిఎం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. విద్యుత్ యూనియన్ నాయకులు డి రవికుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. పలువురు విద్యుత్ ఉద్యోగులు రక్తాన్ని దానం చేశారు. కందుకూరు డివిజన్ విద్యుత్ ఉద్యోగ సంఘం నాయకులు సిహెచ్ వీరాంజనేయులు, విద్యుత్ శాఖ కార్యదర్శి ఒంగోలు యు సుధాకర్ ,డివిజన్ కమిటీ సిహెచ్ నాగేశ్వరరావు, కే సురేష్ జే రమణయ్య ,బి సిరంజీవి ఉన్నారు.

ప్రతిభా పురస్కారాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్‌లో అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన కావలి పట్టణ పరిధిలోని వివిధ యాజమాన్యాలలోని 11 ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు కావలి పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, డాక్టర్ ఎస్. మనోహర్ బాబు, డాక్టర్ పి.వి. శివప్రసాద్ ప్రతిభా పురస్కారాలు పంపిణీ చేశారు. అదేవిధంగా ఈ 11 పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన కావలి జిల్లా ప్రజాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజని కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక శాలువా ఒక పూలమొక్కను బహూకరించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ ఎస్.మనోహర్ బాబు, డాక్టర్ పి.వి.శివప్రసాద్ మాట్లాడుతూ కావలి జె.వి.వి. పట్టణ శాఖ విద్యార్థులను ప్రోత్సహించుటకు ఇటువంటి బహుమతి ప్రదానం చేయడం మంచి శుభపరిణామమన్నారు. కావలి పట్టణంలో జనవిజ్ఞానవేదిక కొనసాగిస్తున్న ఉచిత గుడ్డ సంచులు పంపిణీ కార్యక్రమం, పట్టణ, జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులు, ఉచిత మజ్జిగ పంపిణీ మొదలగు కార్యక్రమాలలో డాక్టర్లను భాగస్వామి చేయడం సమాజంపై తమ బాధ్యతను పెంచినట్లు భావిస్తున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో జన విజ్ఞాన వేదిక కొనసాగించే కార్యక్రమాల్లో తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసానిచ్చారు. అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్లు తమ అమూల్యమైన విలువైన సమయాన్ని వెచ్చించి తమ కార్యక్రమానికి రావడం చాలా అభినందనీయమని కొనియాడారు. విద్యార్థిని విద్యార్థులు ఇంకా మరెన్నో ఉన్నత స్థానాలను అధిరోహించాలని తెలియజేశారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ.రవికుమార్, అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి.హరినాథ్, కోశాధికారి టి.సుబ్బరామ శర్మ, జిల్లా కార్యదర్శి జి.కళ్యాణి ఉపాధ్యక్షులు సి.కల్లయ్య, సంయుక్త కార్యదర్శులు సి హెచ్.శారద, షేక్.ఖాదర్‌భాషా, కార్యవర్గ సభ్యులు ఎం.వి.ఎన్.ప్రసాద్ రావు, మండవ.వెంకట రమణయ్య, షేక్.జమీర్ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు సరఫరా

ప్రజాశక్తి-వరికుంటపాడు

పంట పొలాలకు ఎంతో మేలు చేసి నేలను సారవంతం చేసే పచ్చిరొట్ట విత్తనాలను 50 శాతం సబ్సిడీతో రైతులకు సరఫరా చేయుటకు సిద్ధంగా ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి వి.రవికుమార్ తెలిపారు. 50శాతం సబ్సిడీ ధర పోను రైతులు 10 కేజీల జీలుగలు కోసం రూ.440, 10 కేజీల జనుములు కోసం రూ.440, 8 కేజీల పిల్లి పెసర కోసం రూ.536 తమ రైతు భరోసా కేంద్రాలలోని వ్యవసాయ సహాయకుని ద్వారా నగదు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఒక ఎకరాకు ఒక సంచి పచ్చిరొట్ట విత్తనాలు చొప్పున అధికంగా ఐదు ఎకరాల వరకు రైతులు ఈ అవకాశాన్ని పొందవచ్చని తెలిపారు. రసాయన ఎరువుల వాడకం వల్ల భూమిలోని సహజ సిద్ధమైన పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు అంతరించటంతో పాటు పంట పొలాలు నిస్సారమవుతున్న తరుణంలో పచ్చిరొట్ట ఎరువులను వాడినట్లయితే భూమిలో సేంద్రియ కర్బన శాతం పెంచడంతోపాటు స్థూల, సూక్ష్మ పోషకాలను మొక్కలకు అందుబాటులో ఉంచడానికి తోడ్పడుతాయని తెలిపారు. అలాగే సమస్యాత్మకమైన చౌడు భూములలో పచ్చిరొట్ట ఎరువులు సాగు రైతులకు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు.

స.హ. చట్టంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కావలి

సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి అవినీతిని నియంత్రించాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ప్రజాస్వామ్యంలో అధికారం సొమ్ము ప్రజలదని పాలన సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని పోరాడి సాధించుకున్నారని తెలిపారు. 2005లో కేంద్ర ప్రభుత్వం ఈ స.హ. చట్టాన్ని తీసుకోరావడం జరిగిందన్నారు. ఈ చట్టం అమలు చేసి 18 సంవత్సరాలు అయిందని తెలిపారు. ఈ స.హ. చట్టం ప్రకారం సెక్షన్ 4, 1 బి ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం దగ్గర ఈ సమాచారాన్ని అందుబాటులో ఉంచాలన్నారు. అడిగిన సమాచారాన్ని పౌరులకు 30 రోజుల్లో ఇవ్వాలన్నారు. నిర్లక్ష్యం చేసినా.. జాప్యం చేసినా.. రూ.25వేల వరకు అపరాధ రుసుము వేయొచ్చన్నారు. ఈ చట్టం అమలు జరపడం వల్ల పరిపాలనలో పారదర్శకత్వం ఏర్పడి అవినీతిని నియంత్రించి ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు.

'కాలేరుగుంట'లో అన్నదానం

ప్రజాశక్తి-కావలి

ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన్ రావు 57వ జన్మదినం సందర్భంగా బొందికాయల గోపాల్ సహకారంతో ఆదివారం కాలేరుగుంట గిరిజన కాలనీలో పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పల్లె ప్రవీణ్ మాట్లాడుతూ మధుసూదన్ రావు వారి సేవా ట్రస్ట్ ద్వారా ప్రతిరోజు కనీసం ఒక పేదవానికి అయిన భోజనం పెట్టాలనే సంకల్పం తనకు బాగా నచ్చిందని, ప్రతిరోజు పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తగురీతిలో సహాయ, సహకారాలు అందించాలి అనే దృక్పథంతో సేవలు అందిస్తున్నారని, చాలా సంతోషకరమైన విషయమన్నారు. దామ మధుసూదన్ రావు మరెన్నో పుట్టినరోజులు సుఖసంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో శారద, పల్లెప్రవీణ్, టైం టు హెల్ప్ రమేష్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని నరసాపురం ఎం ఎ ఆర్ ఆర్ పాఠశాలలో 2003–2004 సంవత్సర 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వారి గత స్మృతులను గుర్తుచేసుకున్నారు. పూర్వ విద్యార్థుల కలయికతో నరసాపురం పాఠశాల సందడిగా మారింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మళ్లీ కొన్ని సంవత్సరాల తరువాత విద్యార్థులు ఉపాధ్యాయులు కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. తమ కలయికకు గుర్తుగా పాఠశాలకు కంప్యూటర్‌ను బహుకరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, శ్రీనివాసులు, అలెగ్జాండర్, నాగరాజు, ప్రకాష్, వసుంధర, శారదాంబ, మురళి, శ్రీనివాసులు, పాండురంగ విఠల్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

'మన ఊరు మన డాక్టర్స్'

ప్రజాశక్తి-బిట్రగుంట

బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మన ఊరు మన డాక్టర్స్ కార్యక్రమాన్ని బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సద్గురు ఆర్థోపెడిక్ రైల్వే హాస్పిటల్ వెనక ఉన్న బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ క్రీడామైదానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిట్రగుంటలో పుట్టి చదువుకొని డాక్టర్స్ వృత్తిలో ఇతర ప్రాంతాలలో రాణిస్తున్న ఆనంద్ సాగర్, చంద్రశేఖర్, ఏడుకొండలు, వై వెంకటేశ్వర్లు, చలపతి రావు, మధు, ఇమ్రాన్, రాజశేఖర్, ప్రవీణ్ కుమార్, బ్యులు, నిత్య ప్రశాంతి, శిరీష, తిరుపతమ్మ, శశి ప్రియ, జ పి ఏ శాస్త్రి, జి హారిక, సుధాకర్, రవీంద్ర వాకర్ అసోసియేషన్ సభ్యులు శాలువాలు, పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఎస్ శ్రీనివాసులు శశి కుమార్, ఎ సుందర రాజ్, కె.శ్రీనివాసులు, జీవన్ కుమార్, శ్రీహరి, సత్యనారాయణ, జబ్బార్, శేఖర్, శ్రీనివాసులు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత సుందరయ్యకు నివాళులు

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రజలకు స్ఫూర్తి రాజకీయ నేతలకు మార్గదర్శి కోట్లాదిమందికి విప్లవజ్యోతి, చివరి రక్తపుబొట్టు వరకు ఎర్రజెండాను దేశవ్యాప్తంగా రెపరెపలాడించిన సింహపురి ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందరయ్య నిరాడంబరతకు ఆయన నిలువుటద్దం లాంటి వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని చెర్లో రమణారెడ్డి భవన్ (సిపిఎం కార్యాలయంలో) పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి ఆత్మకూరు సిపిఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు మండల కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య అధ్యక్షత వహించారు. ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి ఎపి రైతుసంఘం మండల కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, చెర్లో సుబ్బారామిరెడ్డి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య క్రమశిక్షణకు పెట్టింది పేరు, అపార విజ్ఞానవంతుడు అని కొనియాడారు. ఆయన తుది శ్వాస వరకు పేద ప్రజల కోసం వారి సంక్షేమం కోసం ఎనలేని కృషి చేశారన్నారు. జిల్లా కౌలు రైతుసంఘం నాయకులు గంట లక్ష్మీపతి మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి అని పిలిస్తే ఆయనకు నచ్చదని, అందుకే ఆయన ఆశయాలు ఆలోచనలకు అనుగుణంగా కుల ప్రస్తావన రాకూడదని పేరు మార్చుకుని పుచ్చలపల్లి సుందరయ్యగా మారారని తెలిపారు. అందరూ ఆయనను కమ్యూనిస్టు గాంధీ అంటారన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సంధాని, సిపిఎం నాయకులు ఆళ్ల హజరత్తయ్య, ఆర్‌టిసి యూనియన్ నాయకులు మహమ్మద్ అలీ, భాస్కర్, యుటిఎఫ్ నాయకులు శివప్రసాద్ గంగాధర్, మహబూబ్ భాషా (వోల్గా టైలర్) హెల్త్ డిపార్ట్‌మెంట్ జీలాని, సాలార్‌సుద్దీన్, కొండా లక్ష్మయ్య, రమణయ్య, గద్దర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : తమ జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసిన గొప్ప త్యాగధనుడు పుచ్చలపల్లి సుందరయ్య అని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య కొనియాడారు. పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వచ్చిన వారికి మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సంఘం నాయకులు గంగినేని తిరుపతి, ఇమామ్ ఖాసీం, సూర్యనారాయణ, ఖాజా హుస్సేన్, ప్రమీల, ఖాజావలీ, హాజరత్ తదితరులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేటలో..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఇందుకూరుపేటలోని ఆటోస్టాండ్ వద్ద సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్, నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు చాన్ భాషా, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, ఇందుకూరుపేట శాఖ కార్యదర్శి కోనేటి వెంకయ్య, ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు దయాసాగర్, వాసు, మనోహర్ సతీష్, టిపిగూడూరు మండలం నరుకూరు సెంటర్ ఆటోయూనియన్ అధ్యక్షులు నాశిన పరశురామయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకట శేషయ్య, అన్నం పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం : పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తాజ్‌కోర్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి మండల కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బారావు, వేము పెంచలయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మంగళ పుల్లయ్య మాట్లాడుతూ సుందరయ్య జీవిత నేటి రాజకీయ నాయకులకు, ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం మజ్జిగ చలివేంద్రాన్ని సిపిఎం మండల కమిటీ సభ్యులు గాడి సుధాకర్ ప్రారంభించి ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఉప్పలపాడు మస్తాన్, సత్తార్, జక్రయ్య, ఫక్రూస, బాలేష్, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

బిట్రగుంటలో..

ప్రజాశక్తి-బిట్రగుంట : దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత పేదప్రజల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య అని బోగోలు సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా బోగోలు సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం జిల్లా కమిటీ సభ్యులు రెహనా బేగం, సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, సిపిఎం నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఎస్‌కె బాదుల్లా, విశ్వనాధరావుపేట శాఖ సభ్యులు రామయ్య, కడనూతల శాఖ సభ్యులు పొట్లూరి శ్రీనివాసులు, కామ్రేడ్స్ చిన్న కొండయ్య, కొప్పోలు ఎల్లయ్య, దమ్ము భాస్కర్, రహమతుల్లా, దమ్ము శంకరయ్య, డి.శ్రీధర్ పాల్గొన్నారు.

ముత్తుకూరులో..

ప్రజాశక్తి-నెల్లూరు : ముత్తుకూరు ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్లో ఆదివారం ఉదయం సిపిఎం ముత్తుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సిపిఎం ముత్తుకూరు మండల కార్యదర్శి గడ్డం అంకయ్య, మన్నే పద్మమ్మ, బెల్లంకొండ సురేష్, సాయి, ఆటో కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిలో..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆదివారం బస్టాండ్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జునరావు పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ సుందరయ్య సమసమాజం కోసం సోషలిజం కోసం కృషి చేశారన్నారు. ప్రజలందరికీ భుక్తి కోసం, భూమి కోసం పోరాటాలు చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ మునీర్ అహ్మద్, సిపిఎం పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఖాదర్ భాషా, సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు.

సిపిఎం కార్యాలయంలో ఆవాజ్ నాయకులు షేక్ జానీ భాషా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేశారు.

కొడవలూరులో..

ప్రజాశక్తి-కొడవలూరులో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గోని దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు : దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత పేద ప్రజల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య చిత్రఫటానికి సీనియర్ నాయకులు మారుబోయిన సుబ్బారావు పులమాల వేసి నివాళు లర్పించారు. 39వ వర్ధంతి సందర్భంగా కోవూరు బజార్ సెంటర్లో మజ్జిగ చలివేంద్ర ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య మాట్లాడుతూ సందరయ్య స్వాతంత్ర ఉద్యమంలో జైలుకెళ్లి అక్కడ నుంచి వచ్చిన తరువాత కమ్మినిస్టుగా భారత విప్లవోద్యమం ఆదర్శంగా వేలాదిమంది కార్యకర్తలు కూడగట్టి ప్రజాఉద్యమలు నడిపారన్నారు. సీనియర్ నాయకులు జక్కా శేషమ్మ, బుజ్జన్న, చాన్‌బాషా, రమేష్, విజయ్ కుమార్, సురేష్, భాస్కర్, వెంకటేశ్వర్లు, నజీర్, బాబు, ఖాదర్ బాషా, ఖాదర్ భాషా, పెద్దబ్బయ్య, రత్నమ్మ, చిన్నమ్మ పాల్గొన్నారు.

రైల్వే గూడ్‌షెడ్ ఆధ్వర్యంలో..

రైల్వే గూడ్‌షెడ్ ఆధ్వర్యంలో ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూల రమేష్ హాజరయ్యారు. సుందరయ్య గురించి మాట్లాడారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, సభ్యులు మురళి, గుడ్ నాయకులు పాల్గొన్నారు.

కావలిలో...

ప్రజాశక్తి-కావలి రూరల్ : కావలి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, సిపిఎం సీనియర్ నాయకులు టి సుబ్బరామ శర్మ, సిపిఎం పట్టణ కార్యదర్శి పి పెంచలయ్య, సీనియర్ నాయకులు వి మల్లికార్జునరావు, సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని డాక్టర్ బెజవాడ రవికుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఎం నాయకులు జి మధుసూదన్ రావు, పి తిరుపాలు, భోగి శెట్టి కిష్టయ్య, సిఐటియు నాయకులు వై కష్ణమోహన్, పి.పెంచల నరసింహం, రిటైర్డ్ ఎంఇఒ చిట్టా బత్తిన కళ్లయ్య, జన విజ్ఞాన వేదిక నాయకులు తోట వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలిరూరల్ : కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా సిపిఎం కార్యాలయంలో కావలి రూరల్ కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో వ్యవసాయ కార్మిక సంఘం జెండాను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సిపిఎం సీనియర్ నాయకులు టి మల్యాద్రి, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కే జాన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ కార్యదర్శి రాధాకష్ణయ్య, సిఐటియు నాయకులు ఎస్‌కె అమీర్‌బాషా, మధు, కుమార్, డివైఎఫ్‌ఐ నాయకులు వినయ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు మండల పరిధిలోని బసవారెడ్డి శంకరయ్య స్మారక భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పులమలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య చేసిన సేవలను సిపిఎం టౌన్ కార్యదర్శి రషీద్ కొనియాడారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, నేతకాని రమణయ్య, చింతల వెంకయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

అల్లూరులో..

దగదర్తిలో..

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్ : దగదర్తి మండల కేంద్రంలోని జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో, నారాయణపురంలోని సిపిఎం కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలేసి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు గోపసాని రమేష్, ఒంటేరు సుధాకర్, పెరికల మాల్యాద్రి, మంద మహేష్, గొల్లపల్లి వెంకటరమణయ్య, నారాయణపురానికి చెందిన చల్ల మాల్యాద్రి, అమెరికన్ సీనయ్య, బత్తుల వెంకయ్య, గోపసాని కృష్ణయ్య, గొల్లపల్లి రామయ్య, గోపసాని మధు, గొల్లపల్లి మల్లికార్జున, గోపసాని సీనయ్య పాల్గొన్నారు.

జలదంకిలో..

ప్రజాశక్తి-జలదంకి : పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమాలు మండలంలోని జమ్మలపాలెం, బ్రాహ్మణ క్రాక, జలదంకి గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. జమ్మలపాలెం గ్రామంలో అడపాల సురేష్, పులుసు కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి జమ్మలపాలెం బస్టాండ్ సెంటర్లో మజ్జిగ చలివేంద్రం నిర్వహించారు. తదుపరి జలదంకి సురే చెంచు రెడ్డి భవనంలో మేలంగి ఆంథోనీ బాబు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ నిర్వహించారు. తొలుత చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రావి మాల్యాద్రి, మండలం రైతు సంఘం కార్యదర్శి గడ్డం మాల్యాద్రి, అడపాల సురేష్, బత్తల నరసింహ, కే నారాయణ, నిమ్మలపల్లి శ్రీనివాసులు, మాల్యాద్రి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : కుల నిర్మూలన వ్యవస్థను రూపుమాపి ఆనాటి తాగునీటి ప్రవేశం లేని వారికి దాహార్తిని తీర్చిన మహోన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్ భాషా పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలను మండల కార్యదర్శి ఫర్దిన్ భాష అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక నాయకులు రామిరెడ్డి దస్తగిరి అహ్మద్ వైద్యులు డాక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడారు. ఎంపిటిసి కాకు విజయ, యుటిఎఫ్ నాయకులు రంతుజాన్ని, మున్న, అంగన్‌వాడీ నాయకురాలు ప్రమీల,, ఆటో యూనియన్ కర్షక పలు ప్రజా సంఘ నాయకులు మండల కమిటీ సభ్యులు పందిళ్ళ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విడవలూరులో..

ప్రజాశక్తి-విడవలూరు : దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి ఆదివారం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుళ్లూరు గోపాల్ ఆధ్వర్యంలో విడవలూరు అంకమ్మ గుడి సెంటర్‌లో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మజ్జిగ చలివేంద్ర ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్టీ ఉద్యమ నిర్మాత పేద ప్రజల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని విడవలూరులో ఘనంగా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో మండలంలోని సిపిఎం నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణారెడ్డికి సత్కారం

ప్రజాశక్తి-కావలి : కావలిలో టిడిపి జెండా రెపరెపలాడుటలో కమ్మ వారి కృషి అనిర్వచనీయమని ఎన్‌డిఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్యక్రిష్ణారెడ్డి అన్నారు. కమ్మవారి సేవా సమితిఆధ్వర్యంలో కమ్మ సోదరులు ఆదివారం కావ్యక్రిష్ణారెడ్డిని వారి నివాసంలో కలిశారు. శాలువా, బొకేలతో ఆయనను సత్కరించారు. అనంతరం కమ్మవారి సేవా సమితి నాయకులు మాట్లాడుతూ కావ్య క్రిష్ణారెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందబోతున్నారని తెలిపారు. కావలిలోని అరాచక పాలనపోయి ప్రశాంత కావలి రాబోతుందన్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ కల్మషం లేకుండా, నిజాయితీగా ఐక్యతతో మనం కష్టపడి పనిచేసి కావలిలో కావ్య క్రిష్ణారెడ్డిని గెలిపిస్తున్నామన్నారు. కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం జెండా తమదిగా భావించి నిద్రాహారాలు మాని, కావలిలో టిడిపికి పట్టంకట్టి చంద్రబాబుకు కావలిని కానుకగా ఇవ్వబోతున్న కమ్మ సోదరసోదరీమణులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. రాజకీయ, అధికార పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తానని తెలిపారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానన్నారు.

దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా..

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని కండ్రికలో ప్రభుత్వ భూమిని బడాబాబుల చేతుల్లో కబ్జాకు గురైంది. నెల్లూరు – ముంబై జాతీయ రహదారి పక్కనే డంపింగ్ యార్డు పక్క ఖాళీగా ఉన్న సర్వే నెంబర్ 1447లో కోట్లు విలువగల 5ఎకరాల ప్రభుత్వ భూమిని ఓ బడా నేత ఆక్రమించి యంత్రాలతో చదును చేశారు. గతంలో అదే సర్వే నెంబర్ భూమి అక్రమణకు గురి కాకుండా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటు చేశారు. అప్పటి నుండి కబ్జాదారులు మౌనంగా ఉండి ఒక్కసారిగా చెలరేగిపోయి జెసిబిల సహాయంతో ముళ్ల చెట్లను తొలగించి చదును చేశారు. ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయిందని, ఖాళీ స్థలం కనబడితే కబ్జా చేస్తున్నారని, ఖాళీగా ఉన్న భూముల్లో పశువులు గడ్డి మేసేందుకు కూడా ఖాళీ లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి

ప్రభుత్వ భూమిలో జామాయిల్ మొక్కలు నాటెందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురవు తున్న రెవెన్యూ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహ రిస్తున్నారు. గతంలో యంత్రాలు పెట్టి చెట్లను తొలగి స్తుండగా అధికారులు గ్రామస్తులు ఆపి జిల్లా కలెక్టర్‌కు కూడా వినతి పత్రాలు ఇచ్చారు. నిందితులపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పురిటిబిడ్డ మృతదేహం కలకలం

ప్రజాశక్తి-ఉదయగిరి

కాలువలో చిన్నారి మృతదేహం

పట్టణం లోని ఆనకట్టలో పురిటి బిడ్డ మృతదేహం దారుణ ఘటన ఆదివారం వెలుగు చూసింది. స్థానికుల వివరాల మేరకు.. ఉదయం అటువైపు వాకింగ్ వెళ్లిన స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది పసికందు మృతదేహాన్ని బయటకు తీసి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. డెలివరీ సమయంలో బిడ్డ చనిపోవడంతో పడేసి ఉంటారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఐ వివరణ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరలించామని పోస్టుమార్టం ఆధారంగా కేసు నమోదు చేస్తామని పూర్తి సమాచారం కోసం విచారణ చేపడుతున్నామన్నారు.

పలుచోట్ల కార్డన్ సెర్చ్..

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం ఇస్లాంపేటలో ఆదివారం ఉదయం 4.30 గంటలకు కావలి ఒకటో పట్టణ పోలీస్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సెర్చ్‌లో కావలి సి.ఐ. తన స్టేషన్ సిబ్బంది 50 మంది, ఎన్నికల కోసం ప్రభుత్వం పంపిన కేంద్ర బలగాలతో కలిసి, ఇస్లాంపేటలోని కొత్త వారిని గుర్తించి, అక్కడ నివసించే రౌడీ, సస్పెక్ట్‌లు ఎలా ఉన్నారని విచారించారు. ఇక్కడ నివసించే ప్రజలు ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎలాంటి ఆధారాలు, కాగితాలు లేని 14 ఆటోలు, మోటార్ సైకిళ్ళు, 2ఆటోలు, 2 కత్తులు,2 చాకులు, ఒక గొడ్డలిని స్వాధీనం చేసుకున్నారు. కొత్తవారిని గుర్తించి, ఇక్కడి ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగినా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించి, స్థానికులకు ధైర్యం చెప్పారు.

బిట్రగుంటలో..

ప్రజాశక్తి-బిట్రగుంట : కావలి రూరల్ సిఐ నాగభూషణం ఆధ్వర్యంలో కప్పరాల తిప్ప గ్రామంలో ఆదివారం కాటన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నాగభూషణం మాట్లాడుతూ కప్పరాల తిప్ప గ్రామంలో పలు నేరాలకు సంబంధం ఉన్న నేరస్తుల ఇళ్ళను సిబ్బందితో ఆదివారం ఉదయం సోదాలు నిర్వహించామని తెలిపారు. అందులో భాగంగా ఏడు ద్విచక్ర వాహనాన్ని కనుగొన్నమని వాటికి ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేని కారణంగా ద్విచక్ర వాహనాలపై కేసు నమోదు చేసి బిట్రగుంట పోలీస్ స్టేషన్‌కు తరలించామని తెలిపారు. కార్యక్రమంలో అల్లూరు ఎస్ఐ శ్రీనివాస రెడ్డి, దగదర్తి ఎస్ఐ మారేడి నాయుడు, బిట్రగుంట, దగదర్తి, అల్లూరు పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ద్విచక్ర వాహనాలను ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి తమ సిబ్బందితో ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. ఆదివారం ఉదయం తెల్లవారుజామున నుండి పట్టణంలోని ఇందిరానగర్, ఎస్‌సి కాలనీ, సినిమా హాలు వీధి పలు ప్రాంతాల్లో పోలీసులు కార్డన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ, నలుగురు ఎస్ఐలు, 40మంది సిబ్బందితో తెల్లవారుజామున ప్రతి ఇంటికి తిరిగారు సరైన ధ్రువపత్రాలు చూపనవి, అనుమాన స్పదంగా ఉన్న వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.